సోమవారం
MONDAY
28.4.2025

నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA





జలదృశ్యం నుంచి
జనదృశ్యం @
బీఆర్ఎస్ 25



# తెలంగాణకు విలన్ కాంగ్రెస్

## ఆపరేషన్ కగార్ ఆపాల్సిందే

కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్‌గఢ్‌లో యువకులను, గిరిజనులను ఊచకోత కోస్తున్నది. అది ధర్మం కాదు. నక్సలైట్లు ప్రతిపాదన పెడుతున్నరు. మేము ప్రభుత్వం దగ్గరికొచ్చి చర్చలు చేయడానికి సిద్ధంగా ఉన్నమని అంటున్నరు. నేను కేంద్రాన్ని కోరుతున్నా. బలం ఉందికదా అని చంపుకుంట పోవడు కాదు. అది ప్రజాస్వామ్యం కాదు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపేయండి. నక్సలైట్లను పిలిచి చర్చలు జరపండి. వాళ్లు ఏమి మాట్లాడుతరో చూడండి. అదిగూడ నల్లనా తెల్లనా దేశం ముందటికి రానీయండి. అట్లకాదు, మొత్తం నరికి పారేస్తం, కోసి పారేస్తం అంటే ఎలా? మిలట్రీ మీదగ్గర ఉన్నది కాబట్టి కొడతరు. కానీ అది ప్రజాస్వామ్యం అనిపించుకోదు. అది ధర్మం కాదు. -కేసీఆర్




- తెలంగాణను బలవంతంగా ఆంధ్రాలో కలిపింది నెహ్రూ
- 1969లో 400 మందిని కాల్చిచంపింది ఇందిర సర్కారు
- బీఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకొని 14 ఏండ్లు ఏడిపించిండ్రు
- తెలంగాణ కోసం పదవులు త్యాగం చేసింది బీఆర్ఎస్ బిడ్డలు
- పదవుల కోసం పెదవులు మూసుకున్నది కాంగ్రెస్ నాయకులు
- వరుసపెట్టి గోల్‌మాల్ దింపుట్ల కాంగ్రెస్‌ను మించినోడు లేడు
- అధికారంలోకి రావడానికి ఎన్ని మాయమాటలు చెప్పిండ్రు
- ఉన్న గాంధీలు, లేని గాంధీలు దిగివడి ఊర్లపొంటి తిరిగిండ్రు
- హామీలే కాదు.. బుక్కులిచ్చి, బాండ్ పేపర్లు రాసిచ్చిండ్రు
- తెలంగాణల ఎందరు దేవుళ్లున్నరో అందరి మీద ఒట్లు పెట్టిండ్రు
- ఇప్పుడెవడూ నమ్ముతలేడు.. అప్పు పుడుతలేదని మాటలు
- ఇంత మోసం.. ఇంత దగానా? రాష్ట్రాన్ని నాశనం చేసిండ్రు
- ఎంత మంచిగున్న తెలంగాణను బొందల పడగొట్టిండ్రు
- యాడాదిల గింత గల్లంతా.. కేసీఆర్ పక్కకు పోంగనే ఆగమా?
- ఈ కాంగ్రెసోళ్లకు ఏం మాయరోగమచ్చె? ఏం బీమారొచ్చె?
- చెరువుల పూడికతీసిన బుల్డోజర్లు నేడు ఇండ్లు కూలుస్తున్నయ్
- ముందుకు పోవాల్సిన తెలంగాణ ఎన్కకు పోతాంది
- యూనివర్సిటీల భూమి అమ్ముతరా?.. విచక్షణ ఉండొద్దా?
- మేం ప్రభుత్వాన్ని కూల్చం.. ప్రజలే మీ ఈపులు సాఫ్ జేస్తరు
- పోలీస్ మిత్రులారా మీకెందుకు దునుకులాట?
- మీ డైరీలల్ల రాసి పెట్టుకోండ్రి.. మేమే వస్తున్నం..జాగ్రత్త!

పద్మాక్షి గుట్టల్లో ప్రతిధ్వనించిన
పర్జన్యశంఖారావమా!

వేయిస్తంభాలలో మార్మోగిన
ఢమరుక నాద విన్యాసమా!

రుద్రేశ్వరుడి శివనర్తనమా..
భద్రకాళి రౌద్రతాండవమా!

కాకతీయుల కోటలో
ధరాకంపిత జన జయధ్వానమా!

అది కేసీఆర్ స్వరమా
తెలంగాణ యుద్ధారావమా!

ఇపుడేం ఉద్యమాలు లేవు. ఎన్నికలు కూడా లేవు... బీఆర్ఎస్ అధికారంలోకూడా లేదు.. అయినా ఉరిమే ఉత్సా హం. ఏదో జాతరకు తరలివచ్చినట్టు..

నేల ఈనిందా? ఆకాశం విరిగిపడిందా?
జనసముద్రం ఉప్పొంగిందా?
తెలంగాణ తనే తరలివచ్చిందా?
ఏమా జనం? ఓరుగల్లు నిండా
ఎక్కడిదీ ప్రజానీకం

ఓరుగల్లు జనసముద్రపు హోరుగల్లు అయ్యింది. దారులన్నీ ప్రజాప్రవాహాలయ్యాయి. ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ. ప్రకంప తీవ్రతను కొలిచేందుకు ఏ రిక్టర్ స్కేళ్లూ పనికిరాలే. కనుచూపు మేర జనసముద్రమే కనిపించింది. కేసీఆర్ కోసం కోట్లాది తెలంగాణ గుండెలు ఎలా ఎదురుచూస్తాయో మరోసారి స్పష్టమైంది. సభావేదిక ముందు కూర్చున్న లక్షల మందే కాదు.. టీవీలముందు ఆసీనులై చూసిన కోట్ల కన్నులు కూడా 'జై కేసీఆర్' అని నినదించాయి

అణచివేతల మధ్య, ఆశల తుంచివేతల మధ్య.. ఈ నేల కేసీఆర్ వైపే చూసింది. నిర్బంధ కాలాల్లోనూ కేసీఆర్ అనే నమ్మిక కోసమే తపించింది. అందుకే రజతోత్సవ ప్రాంగణం వద్ద కేసీఆర్ హెలికాప్టర్ దిగుతుంటే.. ప్రజలు పరుగులుతీశారు. చేతులూపుతూ నినాదాలు చేశారు. కేసీఆర్ మాట్లాడుతుంటే చప్పట్లు కొట్టి మరీ గంతులేశారు. తెలంగాణ దుస్థితిని చెప్పి ఆయన గొంతు గద్గదమైతే.. వారంతా వ్యాకులపడ్డారు. ఆయన మళ్లా పోరాడుదామని పిలుపునిస్తే, జంగ్ సైరన్ మోగిస్తే.. సభలో ఉన్న పది లక్షలకు పైగా జనం పిడికిలెత్తి సై అన్నారు. ఇది కదా ఉద్యమ పార్టీ 25 ఏండ్ల భావోద్వేగపు ప్రయాణానికి సిల్‌సిలా! ఇది కదా మరో మిలియన్ మార్చ్!

> ఇది గులాబీ పార్టీకి
> పెద్ద మలుపు!
>
> రాష్ట్ర రాజకీయాలకు
> పెద్ద కుదుపు!!
>
> అధికారంలోకి వచ్చి
> ఏడాదిన్నర కాకముందే
>
> కాంగ్రెస్‌కు
> కౌంట్‌డౌన్ స్టార్ట్!

ఎర్రటి ఎండలు, సర్కారు అడ్డంకులు లెక్క చేయకుండా అంచనాలను మించి ఎక్కడెక్కడినుంచో తరలివచ్చిన ప్రజలు. ఇపుడేం ఉద్యమాలు లేవు. ఎన్నికలు కూడా లేవు... బీఆర్ఎస్ అధికారంలో కూడా లేదు.. అయినా ఉరిమే ఉత్సాహం. ఏదో జాతరకు తరలివచ్చినట్టు.. సభకు వెళ్లడం తమ బాధ్యత అన్నట్టు వచ్చిన ప్రజలు. ఎపుడో ఉద్యమకాలంలో చూసిన ఊపు. అప్పటి గులాబీ సభల్లో కనిపించిన ఉత్సాహం ఎల్కతుర్తిలో మళ్లీ ఆవిష్కృతమైంది. బీఆర్ఎస్ పనై పోయింది అని కాకిగోల చేసిన గొంతులు ఇప్పుడు మాటలు దొరక్క నీళ్లు నమలాల్సిన పరిస్థితి. పేరుకు పార్టీ రజతోత్సవ సభ కావచ్చు కానీ.. వచ్చిన ప్రజలకు ఇది తెలంగాణ సభ. తెలంగాణ కోసం జరుగుతున్న సభ.

## ఎక్కడున్న తెలంగాణ ఎక్కడికి పోయింది!

- పదేండ్ల పాలనలో అద్భుతాలు చేసి చూపినం
- ఇప్పుడు అన్ని రంగాలూ నాశనమైపోయినయ్
- నా కండ్లముందే ఇదంతా జరుగుతదనుకోలే
- నా మనసుకు ఎంతో బాధైతుంది.. దుఃఖమైతుంది
- మన తెలంగాణ మళ్లీ విజయం సాధించాలె
- ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వులు చిందాలె
- ఎక్కడ పోగొట్టుకున్నమో అక్కడనే వెతకాలె
- బీఆర్ఎస్ రజతోత్సవ సభావేదికపై కేసీఆర్ ఆవేదన
- తెలంగాణ ప్రజల కష్టాలపై గద్గదమై తొణికిన స్వరం

## కాంగ్రెస్‌కున్నది రెండున్నరేండ్లే
## వచ్చేది బీఆర్ఎస్ సర్కారే

- దాన్ని ఎవరూ ఆపలేరు.. ఆపడం ఎవరి తరమూ కాదు
- ఇక నేనే బయల్దేరుత.. అన్ని లెక్కలు తీస్త: కేసీఆర్

ఎంత మంచిగుండె తెలంగాణ.. బొందలపడేసిండ్రు.. నా కండ్ల ముందే ఇట్లయితదనుకోలే.. దేశంలో నంబర్ వన్ స్థానంలో నిలబెట్టిన తెలంగాణను ఇప్పుడు 14, 15వ స్థానంలోకి పడేసిండ్రు. నా కండ్ల ముందు గిట్ల జరుగుతది.. గింత మాయిలమే అయితది.. ఇంత మోసం చేస్తరని అనుకోలే. ఇయ్యాల చాలా బాధ కలుగుతున్నది. చాలా దుఃఖం కలుగుతున్నది. ఇంకా ముందుకు పోవాల్సిన తెలంగాణ వెనకకు పోతున్నది. దీనికి కారణం ఎవరు..? ఈ కాంగ్రెస్ దుర్మార్గులు కాదా? వాళ్లను నిలబెట్టి అడగాల్సిన అవసరం ప్రజలకు లేదా? అడగాలె!

-కేసీఆర్